విలేకరులు కావలెను

ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక

అనంతపురం 5 శ్రీ సత్యసాయి

శుక్రవారం 02 మే 2025



# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

- ఎం.బండమీదిపల్లెలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన
- ప్రభుత్వ అధికారులతో కలిసి
- ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్
- జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావలి.
- ఉపాధి హామీ కింద చెరువులో పూడికతీత పనుల తనిఖీ
- ఫారం ఫండ్ పశువుల షెడ్డు,పశువుల నీటితొట్టె పరిశీలన
- ఎస్డబ్ల్యుపిసి షెడ్డును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





రాప్తాడు, మే 1 (అనంత ప్రభ)

రాప్తాడు మండలం ఎం. బండమీదపల్లె గ్రామంలో గురువారం రోజున జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ (ఐఏఎస్) ప్రభుత్వ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ అధికారులను ఆదేశించారు.ముందుగా ఎం.బండమీదపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ పెన్షన్ పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపడే విధంగా అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ పంపిణీ చేసే విధంగా చొరవ చూపాలని అలాగే పెన్షన్ లబ్ధిదారులు యొక్క కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు ఏవైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. అనంతరం గ్రామ పరిధిలోని లాలాసాహెబ్ పల్లి వద్దనున్న చెరువులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పూడికతీత పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. స్వయంగా గడ్డపార చేతబట్టి జిల్లా కలెక్టర్ ఉపాధి పనులు చేశారు. రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల పనులు చేయగలుగుతున్నారు, మంచినీరు ఇస్తున్నారా, నీడ ఏర్పాటు చేశారా, కూలీల సమస్యలు ఏమైనా ఉన్నాయా..అంటూ అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ పనులకు ఎక్కువ మంది కూలీలను తీసుకురావాలన్నారు. ఉపాధి పనులను చక్కగా చేయాలని, యావరేజ్ రేట్ పెరగాలన్నారు. కూలీలకు నీడ పెద్దగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు చేసేటప్పుడు ఏవైనా ప్రమాదాలు జరిగితే ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకాలు తోడుగా ఉంటాయన్నారు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అనంతరం రాప్తాడు ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ ఉపాధి పనులు చేస్తే రోజుకు 300 రూపాయలు వస్తుందని, గ్రామంలో ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు రావాలని, మీ చుట్టుపక్కల వారికి కూడా ఉపాధి పనులకు రావాలని కూలీలు చెప్పాలని ఆమె సూచించారు. అనంతరం రైతు సాధిక్ వలీ తోటలో ఫారంపాండ్ నిర్మాణాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. ఆ తరువాత గ్రామంలో రైతు బి.గోవిందు నిర్మించుకున్న పశువుల షెడ్డును జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. 2.30 లక్షల రూపాయల అంచనాతో పశువుల షెడ్డును ఏర్పాటు చేయడం జరగగా, రైతుకు బహువార్షిక పశుగ్రాస క్షేత్రం (పెరీనియం ఫాడర్)ను ఉపాధి హామీ ద్వారా పంపిణీ చేసేలా చూస్తామని ఆమె అన్నారు. అనంతరం గ్రామ చివరన ఏర్పాటు చేసిన పశువుల తొట్టెను తనిఖీ చేశారు. మాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో గ్రామాల్లో గోశాలలు ఏర్పాటు, ఇంకుడు గుంతలు, ఫారంఫాండ్లు, పశువుల షెడ్లు, నీటి తొట్టెలు, బహువార్షిక పశుగ్రాస క్షేత్రం ఏర్పాటు, తదితరాలు ఏర్పాటు చేయడం జరుగుతోందని, వీటన్నింటి ద్వారా గ్రామాలను స్వర్ణ గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలియజేసిన విధంగా పేదల సేవలో భాగంగా ప్రభుత్వం ఇంటింటి వద్దకు తరలివచ్చి పెన్షన్లను ఇవ్వడం, గ్రామ అభివృద్ధి పనులు చేస్తున్నామని, ఇందుకు చాలా సంతోషంగా ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. ప్రతి నెల ఒక నియోజకవర్గంలోని ఒక గ్రామంలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందిస్తున్నామని, గురువారం రోజున రాప్తాడు నియోజకవర్గంలోని పి. బండమీదపల్లిలో పెన్షన్లను ఇంటి వద్దకే వెళ్లి అందించామన్నారు. గ్రామంలో పరిశుభ్రత ఇంకా మెరుగయ్యేలా చూడాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ప్లాస్టిక్ వాడకం మానివేయాలని, మురికినీరు వెళ్లేందుకు కాలువలు ఉండాలని, గ్రామం గురించి, మీ చుట్టుపక్కలవారి గురించి ప్రజలంతా ఆలోచించాలన్నారు. వేసవికాలంలో 100 శాతం జాబ్ కార్డులున్న ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పనులకు రావాలని, పనులకు వెళ్తే ఆదాయం వస్తుందని, కూలీలకు పనులకు కల్పిస్తామని ఎంపీడీవో, విజయలక్ష్మి అన్నారు. ఉపాధి పనులు చేయడం ద్వారా భూగర్భజలాలు పెరుగుతాయని, ఎక్కువ పంటలు పండించే అవకాశం ఉంటుందన్నారు. హార్టికల్చర్ లో మామిడి తోటల పెంపకాన్ని మరింత ఎక్కువ ప్రోత్సహిస్తామని, ఉపాధి హామీ కింద ఉద్యాన పంటల మొక్కలు అందిస్తామన్నారు. ప్రతి ఒక్కరి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఉండాలని, పొలాల్లో ఫారంపాండ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంటి వద్ద పశువులు ఉండాలని, వాటి నుంచి ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డ్వామా పిడి సలీమ్ భాష, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా పరిషత్ సీఈవో రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, డిఎల్డిఓ లాలితాబాయి, తహసీల్దార్ విజయ కుమారి, ఎంపిడిఓ విజయలక్ష్మి, డిఎల్పీఓ విజయ కుమార్, ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## బిజెపి తీర్థం పుచ్చుకున్న ధర్మవరం వైసీపీ సీనియర్ నాయకులు



ధర్మవరం, మే 1 (అనంత ప్రభ)

ధర్మవరం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన వైసీపీ సీనియర్ నాయకులు వడ్డే శీన్, బోయ నరసింహలు గార్లు తమ మిత్రబృందంతో కలిసి గురువారం భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పార్టీ కండువాలు కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ, కేంద్రం మరియు రాష్ట్రంలోని బీజేపీ నాయకత్వం ప్రజలకు అనేక అభివృద్ధి పథకాలను అందిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గం లో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారి నేతృత్వంలో డయాలసిస్ సెంటర్ స్థాపన, గ్రామీణ ప్రాంతాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణం ధర్మవరం పట్టణ అభివృద్ధికి రూ.3 కోట్ల ప్రత్యేక నిధుల సమీకరణ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ప్రత్యక్ష లాభాలను అందిస్తున్నారని వివరించారు. ఇక గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనం అవడం జరిగింది , కానీ ఇప్పుడు ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవస్థను స్థిరపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని హరీష్ బాబు తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ గారి సహకారం అమూల్యమైందని కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వ్యవహారి శైలిపై హరీష్ బాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ధర్మవరం ను అభివృద్ధి చేయలేని నాయకులను ప్రజలు తిరస్కరించారు. అయినప్పటికీ తాను ఎమ్మెల్యే అని చెప్పుకోవడం ప్రజాస్వామ్యంపై అవమానంగా ఉంది. నీవు రాజకీయాలలో కొనసాగేందుకు అర్హత లేని వ్యక్తివి అంటూ మండిపడ్డారు. సోషల్ మీడియాలో తాను ఎమ్మెల్యే అనిపించుకోవడం దురుద్దేశపూరితమని, ప్రజల తీర్పును గౌరవించడం నేర్చుకోవాలని హరీష్ బాబు గారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అంబటి సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, బిల్లే శ్రీనివాసులు, పోతుకుంట రాజు, కుంచూపు నారప్ప, భక్తవత్సల నాయుడు, బోయ లింగమయ్య బ్రదర్స్, మహిళా నాయకురాలు రాధమ్మ, నాగరత్నమ్మ, మహాలక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వై.యస్.ఆర్.సి.పి కార్యాలయంలో కార్మికుల దినోత్సవం



అనంతపురము, మే 1 (అనంత ప్రభ)

అంతర్జాతీయ కార్మికుల దినోత్సవాన్ని (మే డే) ని పురస్కరించుకుని స్థానిక రెండవ రోడ్డులోని వై.యస్.ఆర్.సి.పి కార్యాలయంలో వై.యస్.ఆర్.సి.పి అనంతపురము జిల్లా అధ్యక్షులు శ్రీ అనంత వెంకట రామి రెడ్డి గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బోయ గిరిజమ్మ గారు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా మొదటగా పార్టీ ట్రేడ్ యూనియన్ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం చైర్ పర్సన్ గారు మీడియాతో మాట్లాడుతూ శ్రామికులు చేయి చేయి కలిపినప్పుడే ఏ పరిశ్రమైనా ముందుకు వెళ్తుందని, మనం తింటున్న తిండి దగ్గర నుండి, లగ్జరీగా తిరిగే కార్లు, విమానాల వరకు దాని వెనకాల ఎంతోమంది కార్మికుల కష్టం ఉందని, ఈ సందర్భంగా ప్రతి కార్మిక, శ్రామిక సోఅర సోదరీమణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్ర శ్రామిక సోదరులందరికీ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మాజీ శాసన సభ సభ్యులు శ్రీ విశ్వేశ్వర రెడ్డి గారు, అనంతపురము నగర పాలక సంస్థ మేయరు, డిప్యూటి మేయర్లు, కార్పొరేటర్లు, పార్టీ ట్రేడ్ యునియన్ కార్యనిర్వాహక సభ్యులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, వై.యస్.ఆర్.సి.పి సేనియర్ నాయకులు, మహిళా నాయకులు మరియు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## పెన్షన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరిలో ఆనందం కనిపిస్తుంది.. కౌన్సిలర్ విజయ్ కుమార్



తాడిపత్రి, మే 1 (అనంత ప్రభ)

ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నందలపాడు లో ఇద్దరికి భర్త చనిపోయిన నెల వ్యవదిలోనే పెన్షన్ మంజూరు అయినది.. జూటూరు కాలనీలో చిట్టూరు జేమ్స్ అనే వ్యక్తి చనిపోగా ఆయన భార్య చిట్టూరు సుశీలకు మరియు గంజి గోపాల్ అనే వ్యక్తి చనిపోగా గంజి లక్ష్మీదేవి కి గురువారం పింఛన్ అందజేశారు.. నెల వ్యవదిలోనే ప్రభుత్వం నుంచి పింఛన్ మంజూరు కావడంతో వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే జేసీ అష్మిత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తాడిపత్రి పట్టణంలోని 33 వ వార్డు నందలపాడు కౌన్సిలర్ విజయకుమార్ లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు.. వార్డులోని 321 మంది వృద్ధాప్య వితంతు వికలాంగుల పెంచిన సంబంధించి 14,40,500 అందజేశారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్ కుమార్ టిడిపి నాయకులు పావురాల శీన, యోషోబ్, చిన్న, సూరి, సచివాలయ అడ్మిన్ శ్రీనివాసులు, రామయ్య, తదితరులు పాల్గొన్నారు

## కార్మిక దినోత్సవాన్ని నిర్వహించిన సిపిఐ ఎన్. రామకృష్ణ




ఆత్మకూరు, మే 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని మెయిన్ సర్కిల్ నందు సిపిఐ ఎన్ రామకృష్ణ ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవం అని నిర్వహించారు.

ఈ సందర్భంగా సిపిఐ నీళ్లు పాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 139వ మే డే వేడుకలు వాడవాడలా జరుపుకోవడం జరుగుతున్నదిని మే డే వేడుకల ఉద్దేశం ఏమనగా 18 గంటల పని దినాలను వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి కార్మికులు రక్తం చిందించి సాధించుకున్నది .మే 1వ తారీకు ప్రపంచ కార్మికుల పోరాటాల సంఘీభావ దినం 139సంవత్సరాల కార్మిక పెట్టుబడి దోపిడి దారుల వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని కూడా నినదిం దించారు ప్రపంచ కార్మికులు తెచ్చిన ఈ 8 గంటల పని విధానాన్ని మతతత్వ పార్టీలు కార్మికులకు వ్యతిరేకంగా అనేకమైన చట్టాలను తుంగలో తొక్కి 44 లేబర్ కోడ్ లను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల పొట్టను కొడుతున్నారు సమాన పనికి సమాన వేతనమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రగల్భాలు పలుకుతారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటే మర్చిపోవడం జరుగుతున్నది.కార్మికుల హక్కులు కాలరాసి కార్పోరేట్లకు 16లక్షలకోట్లు మాఫీచేయడము చాలా దుర్మార్గము ఇప్పటికైనా కార్మికుల హక్కులను కాపాడాలి ,కార్మికులు చట్టాలను కార్మికుల కర్షకుల కష్టానికి అనుగుణంగా చట్టాలను మార్చాలి, శ్రమజీవుల ప్రతి చెమట బొట్టును వ్యర్థం కాకూడదు, ఇప్పటికైనా ప్రభుత్వరంగ సంస్థలను దేశవ్యాప్తంగా ప్రైవేటు పేరుతో నిర్వీర్యం చేస్తూ ప్రవేటు రంగానికి దాసోహం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గాలి లేకుంటే కార్మికుల చేతిలోనే మీరు బలైపోతారని పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎర్రజెండా తరపున హెచ్చరించడము జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మండల సమైక్య నాయకురాలు సరస్వతి ,ఆటో యూనియన్ శ్రీకాంత్ ,సిపిఐ మండల నాయకులు ఓబులేసు, గోవిందు ,కార్మికులు తులసినాయక్ నాగరాజు నాయక్ , ముత్యాలు ,గోపాల్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు

## పి హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు




యాడికి, మే 1(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని కోన రోడ్డు సర్కిల్లో ఉన్న పీపుల్స్ హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో పి హెచ్ ఆర్ సి జాతీయ అధ్యక్షుడు నాగేంద్ర ఆదేశాల మేరకు గురువారం పీ హెచ్ ఆర్ సి స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండా నారాయణస్వామి మరియు డిస్టిక్ ప్రెసిడెంట్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన పోరాటానికి గుర్తుగా మే డే నిలుస్తుంది అన్నారు. ఆధునిక టెక్నాలజీ యుగంలో చాలామంది కార్మికుల చేత చేయించుకోవాల్సిన పనులను సాంకేతికత సహాయంతో చేయించుకుంటున్నారు అయితే ఎంత టెక్నాలజీ ఉన్నా ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాల్సిందేనని, కార్మికుడు తన చెమట చుక్కలతో పనిచేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగ కార్మిక దినోత్సవం, కార్మికుల ఐక్యత పోరాటాలకు మేడే నిదర్శనంగా నిలుస్తుందని, మనం ఎంత అభివృద్ధి చెందినా కార్మికులను ఎప్పుడూ చిన్నచూపు చూడకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ లింగం చంద్రశేఖర్, డిస్టిక్ మెడికల్ వింగ్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, జిల్లా జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ, చంద్రమౌళి, శివప్రసాద్, మహేష్, రవి, శివకోటి, రాజశేఖర్, దాసరి తిరుమలేష్, నరేష్ తదితర పి హెచ్ ఆర్ సి సభ్యులు పాల్గొన్నారు

## నేడు రైతులకు వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయనున్న ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డి




యాడికి, మే 1(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ భవనంలో తాడపత్రి ఎమ్మెల్యే శ్రీ జేసీ అస్మిత్ రెడ్డి రైతులకు రాయితీ ద్వారా అందించే వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం జరుగుతుందని యాడికి మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలిపారు. యాడికి మండలంలో 35 మంది రైతులకు 9 లక్షల రూపాయల వ్యవసాయ పనిముట్లు పెద్దవడుగూరు మండలంలో 62 మంది రైతులకు 16 లక్షల రూపాయలు రాయితీతో కూడిన వ్యవసాయ పనిముట్లు అందజేయడం జరుగుతుందని కావున ఈ కార్యక్రమానికి యాడికి మరియు పెద్దవడుగూరు మండల రైతులందరూ హాజరుకావాలని తెలిపారు

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, మే 1(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకుడు బత్తుల ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కోడూరు నాగిరెడ్డి, భార్య ప్రమీలమ్మ వీరి కుమారుడు శ్రీనివాసులు రెడ్డి, కోడలు పుష్పవతిల పెద్ద కుమార్తె ఆకాంక్ష రెండవ కుమార్తె జయశ్రీ మొదటి జన్మదిన శుభ సందర్భంగా కుటుంబము అంతా కలిసి భోజనాలు ఏర్పాటు చేసి అగాపే ఆశ్రమంలో ఉన్న నిరాశ్రయులకు అన్నదానం చేశారు.ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా జయశ్రీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రొట్టెల నాయుడు తదితర సన్నిహితులు పాల్గొన్నారు

## రాప్తాడు నియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులుగా వేపచెర్ల కృష్ణ నాయక్



ఆత్మకూరు, మే 1 (అనంత ప్రభ)

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చొరవతో రాప్తాడునియోజకవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులుగా వేపచెర్ల దిగువ తాండ రమావత్ కృష్ణ నాయక్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాపై నమ్మకంతో నాకు అవకాశం కల్పించినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి మరియు రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త , మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి అదేవిధంగా జిల్లా అధ్యక్షులు ఉషశ్రీ చరణ్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నాకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రామావత్ కృష్ణ నాయక్ తెలియజేశారు.

## అనంతపురం జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి బెరీల రాజు



కళ్యాణదుర్గం, మే 1 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం చెందిన బెరీల రాజుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లో ఒక కార్యకర్తగా పార్టీ కోసం ఎంతో శ్రమించి,క్రమశిక్షణతో పార్టీ కోసం పని చేసిన నా యొక్క శ్రమను గుర్తించి వైయస్సార్ పార్టీ అనంతపురం ట్రెడ్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా నన్ను నియమించినందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి కి ,అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షులు అనంత వెంకటరామరెడ్డి రెడ్డి కి, కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర పీఏసీ కమిటీ సభ్యుడు డాక్టర్ తలారి రంగయ్య కి, ,కళ్యాణదుర్గం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలకు మరియు ,నాకు సహకరించిన యూనియన్ జిల్లా కార్యదర్శి పదవి రావడానికి సహకరించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పార్టీ పటిష్టతకు కృషి చేయండి



అనంతపురం, మే 1 (అనంత ప్రభ)

వైయస్సార్ సీపీ లో కష్టపడుతున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ పటిష్ఠకు కృషి చేయాలని వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అనుబంధ పలు విభాగాలలో నియమితులైన నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వైయస్సార్ సీపీ కార్యకర్తల పై కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నారని, కూటమి నేతలు సాగిస్తున్న అరాచక పాలనను గురించి ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చెప్పారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తుంపు తప్పకుండా ఉంటుందన్నారు.కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే జెసి అస్మిత్ రెడ్డిని కలిసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



యాడికి, మే 1(అనంత ప్రభ)

యాడికి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో 500 మార్కులు దాటిన విద్యార్థులు గురువారం తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డిని వారి నివాసంలో కలిసి వారి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేతో వారి సమస్యను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న మేము ఉన్నత చదువులు చదవడానికి ఆర్డిటి సంస్థ పేద విద్యార్థుల కొరకు ఆర్డిటి సెట్ ను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉన్నత చదువుల కోసం అయ్యే ఖర్చును ఆర్డిటి సంస్థ భరిస్తూ ఉండేదని, కానీ ఈ సంవత్సరం ఆర్డిటి సెట్ ను రద్దు చేయడం జరిగిందని, ఈ పరీక్షల ద్వారా చాలామంది మంచి ప్రతిభగల పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేరని, మీరు ప్రభుత్వానికి తెలియచేసి ఆర్డిటి సంస్థ విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలన్నీ యధావిధిగా కొనసాగేలా చూడాలని విన్నవించారు, వీటిపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. విద్యార్థులకు మద్దతుగా విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ సహకరించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు విశ్వనాథ్ కు ధన్యవాదాలు తెలిపారు

## కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే



యాడికి, మే 1(అనంత ప్రభ)

యాడికి మండల పరిధిలోని చందన గ్రామంలో 139వ మేడే కార్మిక దినోత్సవ వేడుకలను గురువారం సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ప్రపంచ కార్మికులారా వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ సిపిఐ సీనియర్ నాయకులు నీలూరు లక్ష్మయ్య చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడు యాదవ్, యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ కార్మికుడు తన చెమట చుక్కలను రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం అని, మే డే కార్మికుల ఐక్యత పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సంసిద్ధం కావాలన్నారు. 44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ చట్టాలుగా తీసుకురావడం దుర్మార్గమైన చర్య అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు, సిపిఐ యువ నాయకులు జూటూరు మహబూబ్ రబ్బాని, చందన బిసి రంగప్ప, సూరప్ప, ప్రజా నాట్యమండలి నరసయ్య, వెంకటేశు, ఏపీ పౌర హక్కుల సంఘం నేత ఆదినారాయణ, ఏపీ ప్రగతిశీల కార్మిక సంఘం నేత చెన్నకేశవుడు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆర్డిటిని రక్షించుకుందాం, ర్యాలీకి పెద్ద ఎత్తున




ఆత్మకూరు, మే 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆర్డిటిని రక్షించుకుందాం, కాపాడుకుందాము కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 2-5-2025 తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ కనకదాసు కల్యాణ మండపం కు ప్రజలు చేరుకోవాలని మండల కేంద్రంలో శ్రీ కనకదాసు కళ్యాణ మండపం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు " ఆర్డిటిని కాపాడుకుందాం రక్షించుకుందాం" కార్యక్రమానికి ర్యాలీ ఉంటుందని ఈ ర్యాలీకి ప్రజలు స్వచ్ఛందంగా పెద్ద తరలి రావాలని మండల ఎంపీపీ హేమలత తెలియజేశారు.

ఆర్డిటిని కాపాడుకుందాం రక్షించుకుందాం కార్యక్రమంపై మండల తహశీల్దారు కు ప్రగతి నివేదికను అందజేయడం జరుగుతుందని

బడుగు బలహీనర్గాలకు, చిన్న సన్నకారు రైతులకు, ఉచిత విద్య వైద్య సేవలను, ఉచితంగా క్రీడాకారులను తీర్చి దిద్దడం, మహిళలకు అండగా నిలబడి సహాయ సహకారం అందించిన ఆర్డిటి సేవలను ప్రభుత్వం కొనసాగించేందుకు ఆత్మకూరు మండల ప్రజానీకం స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్డిటిని కాపాడుకుందాం, రక్షించుకుందాం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా మండల ఎంపీపీ సుబ్బర .హేమలత తెలియజేశారు.

## గిరిజనుల పట్ల నియంతలా వ్యవహరిస్తున్న అనంతపురం మున్సిపల్ కమిషనర్....!

ఎరుకల యువ సైన్యం

అనంతపురం, మే 1 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా నగరపాలక సంస్థ నందు విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్ గారు విధుల్లో చేరి దాదాపు నాలుగు నెలలు కావొస్తోంది, అయితే గత సంవత్సర కాలం నుంచి నెల తిరగక ముందే అధికారులు మారిపోతూ ఉండటం వలన స్థానిక ప్రజల సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్ లోనే ఉంటున్నాయి,

అయితే గిరిజనులకు సంబంధించిన సమస్యలపై ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ గారిని ఎరుకల యువ సైన్యం వ్యవస్థాపకులు పోలా వీరాంజనేయులు కలిసి పలుమార్లు సమస్యలపై వివరించినా కనీస స్పందన లేకుండా కాలయాపన చేస్తూ గిరిజనుల పట్ల ఆయన చూపుతున్న వివక్ష స్పష్టంగా కనిపిస్తుంది,

ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ యాక్ట్ చట్టాలను తుంగలో తొక్కి మున్సిపల్ కార్పొరేషన్ లో అగ్రవర్ణాల వారికే టెండర్లు కాంట్రాక్టులు, పత్తా లేని దళితుల 15 శాతం గిరిజనుల 6 శాతం వాటా..!

గిరిజనుల పట్ల కమిషనర్ చూపుతున్న వివక్ష మరియు వారి సమస్యల పట్ల చూపుతున్న నిర్లక్ష్యంపై అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీ చట్టాన్ని అమలు పరచకుండా దళిత గిరిజనులకు దక్కాల్సిన ఫలాలను అగ్రవర్ణాలకి అప్పనంగా కట్టబెడుతున్న తీరుపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ నమోదు చేసేవరకు ఎరుకల యువ సైన్యం పోరాటం చేస్తుందని తెలియజేస్తున్నాం

## పోలీసు సిబ్బంది పిల్లల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం



అనంతపురం, మే 1 (అనంత ప్రభ)

జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ సంకల్పంతో నెలరోజుల పాటు పోలీసు పిల్లల కోసం నిర్వహిస్తున్న ఉచిత సమ్మర్ కోచింగు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చిన అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి

జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈరోజు స్థానిక పోలీసు ఇండోర్ స్టేడియంలో ఉచిత సమ్మర్ కోచింగు క్యాంపులో భాగంగా చెస్ , షటిల్ , పియానో, డ్రాయింగ్ , హ్యాండ్ రైటింగ్ ...లను అదనపు ఎస్పీ గారు ఈరోజు ప్రారంభించారు

పిల్లల శారీరక, మానసిక మరియు సామాజిక అభివృద్ధికి దోహదపడటమే కాకుండా పిల్లలకు ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విద్యా సంబంధిత అంశాలను ఈ క్యాంపులు అందిస్తాయని అదనపు ఎస్పీ అభిప్రాయపడ్డారు

అంతేకాకుండా...పిల్లలకు వేసవి సెలవులను ఆసక్తికరంగా గడిపే అవకాశం లభిస్తుంది. పిల్లలకు కొత్త స్నేహితులు మరియు నైపుణ్యాలు లభిస్తాయన్నారు

ఈకార్యక్రమంలో అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ , టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, ఆర్ ఎస్ ఐ బాబ్జాన్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణ, వివిధ క్రీడలు ఆటలకు సంబంధించిన పలువురు కోచ్ లు, పోలీస్ రక్షక్ ప్రీ ప్రైమరీ స్కూలు సిబ్బంది, పోలీసు సిబ్బంది పిల్లలు, తదితరులు పాల్గొన్నారు


## కార్మికులకు సన్మాన కార్యక్రమం



కూడేరు, మే 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని కొర్రకోడు గ్రామంలో మే డే సందర్భంగా గురువారం రోజున కార్మికులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్మికులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం కొర్రకోడు సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కార్మికులు ఒక రోజుకు 8. 9 గంటల పనిచేసే విధంగా సమయానికి కేటాయించుకోవాలని మరి ఐదు గంటలకు ఒకసారి విరామం కూడా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, పంచాయతీ సెక్రటరీ వెంకటనారాయణ, సచివాలయం సిబ్బంది,మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వైసిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా దొడ్డకల్ల రమేష్



కూడేరు, మే 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక పరిధిలోని ఇప్పేరు గ్రామానికి చెందిన దొడ్డకల్ల రమేష్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉ రవకొండ నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో అనంతపురం జిల్లా ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా దొడ్డకల రమేష్ నియమితులయ్యారు. ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా నన్ను ఎన్నుకున్నందుకు వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరియు ఉరవకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన వెల్ఫేర్ అసిస్టెంట్



కూడేరు, మే 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని చోళ సముద్రం పంచాయతీ జయపురం గ్రామం నందు గురువారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెంచను లబ్ధిదారుల ఆర్థిక అవసరాలకు దృష్టిలో ఉంచుకొని అర్హత కలిగిన ప్రతి పెన్షన్ లబ్ధిదారులకు ప్రతినెల ఉదయం 6 గంటల సమయానికి సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్ తో పాటు సచివాలయ సిబ్బంది ఇల్లు ఇల్లు తిరుగుతూ లబ్ధిదారులు ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేశారు. ఉదయాన్నే పెన్షన్ ను నేరుగా పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేసినందుకు వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రతినెలా ఒకటో తారీఖున నిరుపేదలకు నేరుగా పింఛను పంపిణీ చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## కూడేరు ఎంపీడీవో కార్యాలయం నందు కార్మికులకు సన్మాన కార్యక్రమం



కూడేరు, మే 1 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు మే డే సందర్భంగా గురువారం రోజున స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు స్థానిక సర్పంచ్ లలితమ్మ ప్రభుత్వ అధికారులతో కలిసి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మీనుగ లలితమ్మ ఎంపీడీవో కుళాయి స్వామి, ఈ ఓ ఆర్ డి రాధాకృష్ణ, పంచాయతీ సెక్రటరీ రమాదేవి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన మండల తెదేపా నాయకులు




ఆత్మకూరు, మే 1 (అనంత ప్రభ)

అమరావతి నవ నిర్మాణం (పునర్నిర్మాణం) కు ఆత్మకూరు మండల కేంద్రం నుండి మండల తెదేపా నాయకులకు గురువారం రోజు సాయంత్రం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రం నుండి అమరావతికి బయలుదేరి వెళుతున్న వాహనం కు మండల తాసిల్దార్ లక్ష్మీ నాయక్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీనరసింహులు, మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ చౌదరీ,వెంకటనారాయణ,,, ఓబులపతి, గాలి నర్సింహులు,లక్ష్మీదేవమ్మ,, రామాంజనేయులు, వీఆర్వో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం అర్బన్ వై.ఎస్.ఆర్ సి.పి. క్రిస్టియన్ మైనారిటీ పార్టీ వైస్ ప్రెసిడెంట్.రాజ్ కుమార్



అనంతపురం, మే 1 (అనంత ప్రభ)
అనంతపురం అర్బన్ వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ గా అనంతపురం ఒకటావా డివిజన్ చెందిన రాజకుమార్ ను రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డిఆదేశాల మేరకు అనంతపురం వై.ఎస్.ఆర్.పార్టీ మాజీ యమ్.యల్.ఏ.అనంత వెంట్రామి రెడ్డి ఆధ్వర్యంలో క్రిస్టియన్ మైనారిటీ విభాగానికి రాజ్ కుమార్ ను నియమితులయ్యారు. వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ జగన్మోహన్ రెడ్డి గారికి. మరియు మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం అర్బన్ వైఎస్ఆర్సిపి క్రిస్టియన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్ పత్రిక ముకంగా మాట్లాడుతూ నేను మొదటి నుండికులా బేధం లేకుండానా వంతుగా ప్రజా సేవ అందరికి అందు బాటాలో వుంటూనాకు అప్పగించిన పదవికి నేను నా సాయశక్తుల వన్నెతెస్తాను అంటూ వై.ఎస్.ఆర్.పార్టీకి నా సాయ శక్తులు గా పని చేసినందుకు నాపైన నమ్మకం ఉంచి అనంతపురం మాజీ యమ్.యల్.ఏ.అనంత వెంట్రామిరెడ్డి మరియు జగన్ మోహనరెడ్డి గారికి నా కృతజ్ఞతలు తెలుపుచున్నాను.

## సింగనమల మండలంలో తరిమెల గ్రామంలో 139 మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం



శింగనమల, మే 1 (అనంత ప్రభ)
సింగనమల మండలంలో తరిమెల గ్రామంలో 139 మే డే ప్రపంచ కార్మిక దినోత్సవం జరిగింది ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా కమిటీ నుండి అఖిల భారత రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ సింగనమల ఏఐకేఎంఎస్ మండలం జిల్లా కమిటీ సభ్యుడు రామాంజనేయులు వజ్రగిరి స్వరనాగప్ప దేవత్వం ఆంజనేయులు అనిల్ కుమార్ ఆది మరియు పామిడి మండల కమిటీ సభ్యులు పెద్దన్న ఓబులేసు గార్లదిన్నె కమిటీ నుండి రాజశేఖర్ భాష తదితరులు పాల్గొని ప్రపంచ కార్మికులారా ఏకంకండి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి కార్మిక చట్టాలు సవరించిన కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం పోరాడుదాం ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడుదాం జోహార్ అమరవీరులకు నివాళులర్పిస్తూ జండా ఆవిష్కరణ చేసి ప్రజా సమస్యల కొరకై నిరంతరము పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది సింగనమల మండలం కమిటీ అఖిలభారత రైతులు సంఘం

## పెద్దవడగూరు మండలం చిత్రచేడు మామిడి చెట్లు నరికివేత ఘటన ఛేదింపు




అనంతపురం, మే 1 (అనంత ప్రభ)
ఈ నెల 17వ తేదీ చిత్రచేడు గ్రామంలో సన్న నారాయణకు చెందిన మరియు వారి బంధువులకు చెందిన 105 మామిడి చెట్లు నరికేశారని ఫిర్యాదుతో పెద్దవడగూరు ఎస్సై ఆంజనేయులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయుల ఆధ్వర్యంలో పోలీసు బృందం కేసు ఛేదింపు పనిలో నిమగ్నమయ్యింది. ఆ కేసు విచారణలో భాగంగా ఈరోజు ఉదయం 11 గంటలకు చిత్రచేడు గ్రామ పరిసరాల్లో కమ్మన్న గారి రమేష్ అలియాస్ భగవంత, చింతాకు శంకరలను అరెస్టు చేశారు. ఈ కేసులో ఫిర్యాది బంధువులైన ఒకరితో కమ్మన్న గారి రమేష్ ఏ భగవంత అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని... ఈ విషయంలో అతనిని మందలించారు. దీన్ని మనసులో పెట్టుకొని కక్ష పెట్టుకొని రమేష్ తనకు పరిచయం ఉన్న చింతాకు శంకరతో గత ఆరు నెలల నుండి ఫిర్యాది మరియు వారి బంధువులను ఎలాగైనా నష్టపరచాలని ఉద్దేశంతో పలు కుట్రలు చేయడం జరిగింది. ఆ కుట్రలో భాగంగా ఒక వ్యక్తిని చంపాలని అదే విధంగా కొట్టాలని కూడా కుట్రపన్నినారు కానీ అవి సఫలం కాలేదు. ఆ తర్వాత ఫిర్యాది యొక్క గడ్డివామును తగలబెట్టడం, స్టార్టర్ పెట్ట దొంగలించడం ఇటువంటివి చేశారు. సదరు కుట్రలపై ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదు. తమను ఎవరు ఏమి చేయలేరని ఉద్దేశంతో ఆ అక్రమ సంబంధం కలిగి ఉన్న ఆ మహిళ ప్రోత్సాహంతో ఈనెల 17వ తారీకు తోటలోకి వెళ్లి కొడవలితో ఇద్దరూ మామిడి చెట్లను నరికేశారు

## బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ కాలనీలో మే డే కార్యక్రమం



అనంతపురం, మే 1 (అనంత ప్రభ)
ఈ నెల 17వ తేదీ చిత్రచేడు గ్రామంలో సన్న నారాయణకు చెందిన మరియు వారి బంధువులకు చెందిన 105 మామిడి చెట్లు నరికేశారని ఫిర్యాదుతో పెద్దవడగూరు ఎస్సై ఆంజనేయులు కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సి.ఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయుల ఆధ్వర్యంలో పోలీసు బృందం కేసు ఛేదింపు పనిలో నిమగ్నమయ్యింది. ఆ కేసు విచారణలో భాగంగా ఈరోజు ఉదయం 11 గంటలకు చిత్రచేడు గ్రామ పరిసరాల్లో కమ్మన్న గారి రమేష్ అలియాస్ భగవంత, చింతాకు శంకరలను అరెస్టు చేశారు. ఈ కేసులో ఫిర్యాది బంధువులైన ఒకరితో కమ్మన్న గారి రమేష్ ఏ భగవంత అక్రమ సంబంధం కలిగి ఉన్నాడని... ఈ విషయంలో అతనిని మందలించారు. దీన్ని మనసులో పెట్టుకొని కక్ష పెట్టుకొని రమేష్ తనకు పరిచయం ఉన్న చింతాకు శంకరతో గత ఆరు నెలల నుండి ఫిర్యాది మరియు వారి బంధువులను ఎలాగైనా నష్టపరచాలని ఉద్దేశంతో పలు కుట్రలు చేయడం జరిగింది. ఆ కుట్రలో భాగంగా ఒక వ్యక్తిని చంపాలని అదే విధంగా కొట్టాలని కూడా కుట్రపన్నినారు కానీ అవి సఫలం కాలేదు. ఆ తర్వాత ఫిర్యాది యొక్క గడ్డివామును తగలబెట్టడం, స్టార్టర్ పెట్ట దొంగలించడం ఇటువంటివి చేశారు. సదరు కుట్రలపై ఎటువంటి ఫిర్యాదు ఇవ్వలేదు. తమను ఎవరు ఏమి చేయలేరని ఉద్దేశంతో ఆ అక్రమ సంబంధం కలిగి ఉన్న ఆ మహిళ ప్రోత్సాహంతో ఈనెల 17వ తారీకు తోటలోకి వెళ్లి కొడవలితో ఇద్దరూ మామిడి చెట్లను నరికేశారు

## సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహము అభివృద్ధి పనులను పర్యవేక్షించిన వెల్ఫేర్ ఈడి రాధిక



తాడిపత్రి, మే 1 (అనంత ప్రభ)
ఈ రోజు తాడిపత్రి పట్టణం 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ బాలికల వసతి గృహమునందు జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను. సోషల్ వెల్ఫేర్ ఈడి రాధిక గారు పర్యవేక్షించడం జరిగినది. అభివృద్ధి విషయంలో ఎక్కడా కూడా రాజీవ్ పడకుండా నాణ్యతగా జరగాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున్ గారు కూడా పాల్గొనడం జరిగింది

## అవినీతికి పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో విద్యుత్ శాఖ ఇన్చార్జి విజయ్ కుమార్ సస్పెండ్




శింగనమల, మే 1 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా సింగనమల మండలం విద్యుత్ శాఖ ఇన్చార్జి విజయ్ కుమార్ ను సస్పెండ్ చేసినట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్పీ శేషాద్రి శేఖర్ తెలిపారు సింగనమల మండలం చిన్నమట్లగుంది గ్రామానికి చెందిన రైతు ముఖ్య రెండు వ్యవసాయ సర్వీస్ లు కోసం రైతు నుండి ఏ ఈ విజయ్ కుమార్ 15000 నగదు ఐదువేల రూపాయలు ఫోన్ పే చేయించుకున్నట్లు రుసువైనది విషయం వెలుగులోకి రావడంతో జిల్లా ఎస్ ఈ స్పందించి విచారణ ఏఈ అవినీతికి పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తున్నట్లు తెలియజేశారు

## పించన్ల పెంపు చేసి, ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు .. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, మే 1 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం,నార్పల మండలం వెంకటంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ డబ్బులను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణి చేసిన నియోజవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ .

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ పేదలకు పించన్ల పెంపు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు దేనన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఒక నెల పెన్షన్ల డబ్బులు తీసుకోకపోతే, డబ్బులు ఎగరగొట్టేదని, కూటమి ప్రభుత్వం లో ఒక నెల తీసుకోకుంటే, 2 నెలల పెన్షన్ , 3 నెలల పెన్షన్ ఒకేసారి ఇవ్వడం పట్ల పేదలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత వైసిపి హయాంలో 1000 రూపాయల పెన్షన్ పెంపు కోసం ఐదేళ్లు తీసుకుంటే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 3000 ఉన్న పెన్షన్ను 4000 రూపాయలు పెంచి, ఆర్థిక భరోసా ఇచ్చారని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వం లో పింఛన్ పొందే భర్త చనిపోతే, భార్యకు పింఛన్ ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం లో పింఛన్ పొందుతున్న భర్త మరణిస్తే , మరుసటి నెలలో భార్యకు స్పౌజు కింద వితంతు పింఛన్ మంజూరు మంజు చేస్తున్న ఏకైక ప్రభుత్వం మన కూటమి ప్రభుత్వమని తెలిపారు.అనర్హత పెన్షన్ల ఏరివేత తర్వాత కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం రాగానే సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం, గతంలో ఆగిపోయిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లకు స్వయం ఉపాధి కోసం సబ్సిడీ రుణాలు తిరిగి అమలు కావడం ఇది మంచి ప్రభుత్వమని ప్రజలు మాట్లాడుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు

## వ్యతిరేకిద్దాందిప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం కార్మికహక్కులను ,చట్టాలను రక్షించుకుందాము



శింగనమల, మే 1 (అనంత ప్రభ)
ప్రపంచవ్యాప్తంగా 139వ మే డే వేడుకలు వాడవాడలా జరుపుకోవడం జరుగుతున్నది మే డే వేడుకల ఉద్దేశం ఏమనగా 18 గంటల పని దినాలను వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి కార్మికులు రక్తం చిందించి సాధించుకున్నది .మే 1వ తారీకు ప్రపంచ కార్మికుల పోరాటాల సంఘీభావ దినం 139సంవత్సరాల కార్మిక పెట్టుబడి దోపిడి దారుల వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని కూడా నినదిం దించారు ప్రపంచ కార్మికులు తెచ్చిన.విధానాన్ని మతతత్వ పార్టీలు కార్మికులకు వ్యతిరేకంగా అనేకమైన చట్టాలను తుంగలో తొక్కి 44 లేబర్ కోడ్ లను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల పొట్టను కొడుతున్నారు సమాన పనికి సమాన వేతనమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రగల్పాలు పలుకుతారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటే మర్చిపోవడం జరుగుతున్నది.కార్మికులహక్కులు కాలరాసి కార్పోరేట్లకు 16లక్షలకోట్లు మాఫీచేయడము చాలాదుర్మార్గము ఇప్పటికైనా కార్మికుల హక్కులను కాపాడాలి ,కార్మికులు చట్టాలను కార్మికుల కర్షకుల కష్టానికి అనుగుణంగా చట్టాలను మార్చాలి, శ్రమజీవుల ప్రతిచెమటబోట్టును వ్యర్థంకాకూడదు, ఇప్పటికైనా ప్రభుత్వరంగసంస్థలను దేశవ్యాప్తంగా ప్రైవేటు పేరుతో నిర్వీర్యం చేస్తూ ప్రవేటు రంగానికి దాసోహం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గాలి లేకుంటే కార్మికుల చేతిలోనే మీరు బలైపోతారని పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎర్రజెండా తరపున హెచ్చరించడము జరుగుతున్నది .


పాల్గొన్నవారు,సీపీఐమండలసహాయకార్యదర్శి చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న, చంద్రశేఖర్ ,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, వ్యవసాయ మండలఅధ్యక్ష కార్యదర్శులు,మునిస్వామి,ఓబుల పతి, నారప్ప, రామాంజనేయులు ,మధు రెడ్డి, దస్తగిరి,రూప్లానాయక్, చెన్నప్ప,అజయ్, తాతయ్య ,సాలన్న,అదెన్న,శ్రీనివాసులు,మసూద్ వలి,ఈశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు







## త్రిఫల చూర్ణం తీసుకుంటే అందం, ఆరోగ్యం- దాన్ని ఎలా తీసుకోవాలంటే?



అజీర్తి సమస్యలు వేధిస్తున్నాయా? రాత్రి నిద్ర తర్వాత జుట్టు రాలిపోవడం జరుగుతుందా? మొహం మీద ఎప్పుడు మొటిమలు వస్తూ ఇబ్బంది పెడుతున్నాయా? కావిటీస్ తో బాధపడుతున్నారా? అధిక బరువు కూడా వేధిస్తుందా? ఈ సమస్యలన్నింటికి ఒక్కటే పరిష్కారం. అదే ఆయుర్వేదంలోని త్రిఫల చూర్ణం. ఎన్నో ప్రయోజనాలు కలిగిన గొప్ప మూలికల పదార్థం. జీర్ణకోశ సమస్యల దగ్గర నుంచి దంతాలు పుచ్చిపోకుండా కాపాడే వరకు ఇది అన్ని విధాలుగా ఉపయోగపడుతుంది. వ్యాధులని తగ్గించి దీర్ఘాయువుని పెంచేందుకు దీన్ని తీసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు.

### త్రిఫల అంటే ఏంటి?

అమలాకి, బిభితాకి, హరితకి అనే మూడు ఆయుర్వేద మూలికల పొడి ఈ త్రిఫల చూర్ణం. ఆయుర్వేదం ప్రకారం వాటా, పిత, కఫ దోషాలని ఇది సమతుల్యం చేస్తుంది. శక్తివంతంగా అనారోగ్యాలు లేకుండా చురుకైన జీవితాన్ని గడిపేందుకు త్రిఫల చూర్ణం సహాయపడుతుంది. అమలాకి అంటే ఉసిరి. కాలేయ పనితీరుని నియంత్రిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది. బిభితాకి కఫ దోషాన్ని సమతుల్యం చేస్తుంది. పెద్ద పేగుని శుభ్రపరుస్తుంది. శ్వాసకోశ వ్యవస్థని కాపాడుతుంది. హరితకిలో యాంటీ మైక్రోబయల్ లక్షణాలు ఉన్నాయి. జీర్ణవ్యవస్థని మెరుగుపరచడానికి సహాయపడతాయి.

### ఎలా తీసుకోవాలి?

త్రిఫల పొడి, క్యాప్స్యూల్, ద్రవ రూపంలో లభిస్తుంది. ఏది ఎంచుకున్నా మంచిదే. మౌత్ వాష్, చర్మ సంరక్షణ లేదా జుట్టు సంరక్షణ కోసం ఉపయోగించాలని అనుకుంటే దాన్ని పొడి రూపంలో తీసుకోవాలి. రుచి నచ్చకపోతే క్యాప్సూల్స్ గా తీసుకోవచ్చు. దీని వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు..

వ్యర్థాలని తొలగిస్తుంది: పేగుల్లోని విష వ్యర్థాలని తొలగించడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియని మెరుగుపరుస్తుంది. రోజంతా శక్తి పుష్కలంగా ఉంటుంది. పెద్ద పేగు శుభ్రపడటం వల్ల అధిక బరువు తగ్గించేందుకు సహాయపడుతుంది.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల శరీరంలోని హానికరమైన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలని తగ్గిస్తుంది. ధమనుల్లో ఫలకం ఏర్పడకుండా అడ్డుకుంటుంది. అధిక రక్తపోటుని తగ్గించి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఊబకాయం, మధుమేహం వల్ల కలిగే గుండె సమస్యల నుంచి రక్షిస్తుంది.

కంటికి మేలు: కంటి శుక్లం, దృష్టి లోపం, గ్లకోమా వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది. త్రిఫల చూర్ణాన్ని రోజూ తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుంది.

రోగనిరోధక శక్తిని పెంచుతుంది: యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, టానిన్లు, ఫినాల్స్, పాలీఫెనాల్స్, ఫైటో కెమికల్స్ తో పాటు ఇతర పోషకాలు అధికంగా ఉన్నాయి. యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల జలుబు, దగ్గు, సాధారణ ఇన్ఫెక్షన్లు, అలర్జీలని నయం చేసేందుకు సహాయపడుతుంది. తెల్ల రక్తకణాల స్థాయిని పెంచుతుంది.

ఐబీఎస్ కి చికిత్స: ఇరిటేటబుల్ బవెల్ సిండ్రోమ్(ఐబీఎస్) చికిత్సకి కొన్ని సందర్భాల్లో ఉపయోగపడుతుంది. మలబద్ధకం సమస్య ఉంటే దీన్ని తీసుకోవచ్చు. ఒకవేళ అతిసారం ఇబ్బంది పెడుతుంటే మాత్రం ఈ చూర్ణం తీసుకోకపోవడమే ఉత్తమం.

దంత సమస్యకి నివారిణి: యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కలిగిన త్రిఫల చూర్ణం తీసుకోవడం వల్ల దంతాలు పుచ్చిపోకుండా కాపాడుతుంది. చిగురు వాపుని తగ్గిస్తుంది. దీని మౌత్ వాష్ గా తీసుకుంటే నోటి ఇన్ఫెక్షన్స్ ని నివారిస్తుంది.

జుట్టు పెంచుతుంది: జుట్టు ఆరోగ్యానికి ఇది చాలా చక్కగా ఉపయోగపడుతుంది. ఈ చూర్ణాన్ని కొబ్బరి నూనెతో కలిపి తలకు, జుట్టుకి బాగా పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపుతో శుభ్రం చేసుకోవాలి. వారానికి రెండు సార్లు ఈ రెమిడీని ప్రయత్నిస్తే మీరు మంచి ఫలితాలు చూస్తారు.

మొటిమలు తగ్గిస్తుంది: విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఇందులోని కొల్లాజెన్ చర్మం మీద ముడతలు తగ్గించడంలో సహాయపడుతుంది. మొటిమలు రాకుండా నివారిస్తుంది. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది.

AP 4PG 02 05 2025 FRIDAY qxp_Layout 1 02-05-2025 06:05 AM Page 4



# హీరోయిన్ హన్సికపై దారుణంగా కేసు నమోదు.. కష్టాల్లో దేశముదురు బ్యూటీ



తెలుగు సినిమా దగ్గర హీరోయిన్ గా అత్యంత పిన్న వయస్సులోనే కెరీర్ స్టార్ట్ చేసిన హీరోయిన్స్ లో ఇటీవల యంగ్ హీరోయిన్స్ శ్రీలీల అలాగే కృతి శెట్టి లాంటి బ్యూటీలు కనిపిస్తారు. కాగా ఈ ఇద్దరు హీరోయిన్స్ కూడా కేవలం తమ 17వ ఏటకే సినీ రంగ ప్రవేశం చేసి తెలుగు ఆడియెన్స్ మెయిన్ గా యువత హృదయాలు కొల్లగొట్టారు. ఇలాంటి అంశాలు మన హీరోయిన్స్ లో ఒకింత ఇంట్రెస్టింగ్ గా అనిపిస్తాయి కానీ వీళ్ళ కంటే చిన్న వయస్సులోనే తన వయసుకి మించిన రోల్ చేసిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది హన్సిక మోత్వానీ అని చెప్పాలి. మన తెలుగు సినిమాకి అయితే దేశ ముదురు సినిమాతో అప్పట్లో సంచలనం రేపిన హన్సిక తన తెలుగు సినిమా చేసిన నాటికి తన వయస్సు కేవలం అంటే కేవలం పదిహేనేళ్ళు మాత్రమే.

ఇలా పదిహేనేళ్లకే కెరీర్ స్టార్ట్ చేసిన హన్సిక అక్కడ నుంచి హిందీ కంటే ఎక్కువ తెలుగు సహా తమిళ సినిమాలు చేస్తూ సౌత్ లోనే బిజీగా మారింది. ఇలా కొన్నేళ్లపాటు తన హవా చూపించింది కానీ నెమ్మదిగా ఫేడ్ అవుట్ అవ్వడం కూడా మొదలైంది. కాగా ఇలా గత 2022 ఏడాదిలో హన్సిక అన్నేళ్ల సినిమా లైఫ్ నుంచి పెళ్లి చేసుకొని షాకిచ్చింది. చాలా సింపుల్ గా పెళ్లి చేసేసుకుంది కానీ తాజాగా ఈ హీరోయిన్ పై గృహ హింస కేసుకు సంబంధించి వార్తలు వైరల్ గా మారాయి. అయితే ఈ గృహ హింస కేసులు అనేవి దాదాపు భర్తలపై భార్యలు పెడుతుంటారు అని ఎక్కువగా వింటుంటారు. కానీ ఇక్కడ హన్సిక మీద ఆమె భర్త పెట్టాడా అంటే? సమాధానం కాదు అని తెలుస్తుంది. మరి హన్సిక మీద గృహ హింస కేసు పెట్టడం ఏంటి అనేది ఆరా తీస్తే అసలు విషయం బయటకి వచ్చింది.

కాగా హన్సికకి ఓ సోదరుడు ఉన్నాడు. ప్రశాంత్ మోత్వానీకి హన్సిక కంటే ముందే 2020 లో వివాహం జరిగింది. కాగా తనకి తన భార్యకి సరైన సఖ్యత లేని నేపథ్యంలో తన భార్య అతనిపై సహా హన్సిక ఇంకా వారి అమ్మపై కూడా గృహ హింస కేసును పెట్టిందట. కాగా గత కొన్నాళ్ల నుంచి సాగుతున్న ఈ కేసు నుంచి తనని తన తల్లిని తప్పించాలని తనకి సంబంధం లేదు అన్నట్టుగా ముంబై కోర్ట్ ని ఆమె ఆశ్రయించిందట. దీనిపై ప్రస్తుతం వాదోపవాదనలు ఇరు పక్షాల వైపు జరుగుతున్నాయట. అలాగే ప్రస్తుతం ముందస్తు బెయిల్ లో హన్సిక ఉన్నట్టుగా కూడా తెలుస్తుంది. మరి ఈ కేసు విషయంలో హన్సికకి ఎలాంటి తీర్పు దక్కుతుందో చూడాలి. మరి కాగా హన్సిక ఇపుడు తెలుగులోనే పలు సోలో సినిమాలు చేస్తుండగా వాటితో పాటుగా పలు రియాలిటీ షోస్ లో న్యాయ నిర్ణేతగా కూడా చేస్తున్నారు. హీరోయిన్ గా అయితే ప్రస్తుతం తనకి ఎలాంటి అవకాశాలు లేవు.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు. పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?





సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# సికందర్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్


రాజ్‌కోట్ రాజవంశానికి చెందిన సంజయ్ రాజ్‌కోట్ అలియాస్ సికందర్ అలియాస్ రాజాసాబ్ (సల్మాన్ ఖాన్), రాణి సాయిశ్రీ (రష్మిక మందన్న) అన్యోన్య దంపతులు. తమ ప్రాంతంలోని ప్రజలను కంటికి రెప్పలా చూసుకొంటారు. మంత్రి ప్రధాన్ (సత్యరాజ్)తో వైరం కారణంగా సాయిశ్రీ మరణిస్తుంది. అయితే తన కోరిక మేరకు ముగ్గురికి ఆమె అవయవదానం చేస్తుంది. అయితే అవయవదానం పొందిన వారికి మంత్రి ప్రధాన్ నుంచి ముప్పు ఏర్పడుతుంది. అయితే ఆ ముగ్గురు జీవితాల్లో ఉన్న సమస్యలు, మంత్రి అనుచరులు దాడిని అడ్డుకొనేందుకు సికందర్ ముంబైకి వెళ్తాడు.


మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్‌తో సికందర్ గొడవ ఏమిటి? తన కొడుకుతో గొడవ పడిన సంజయ్‌తో మంత్రి ఎలా ప్రతీకారం తీర్చుకోవాలనుకొన్నాడు? సాయిశ్రీ ఎలా చనిపోయింది? అవయవదాన గ్రహీత వైదేహీ (కాజల్ అగర్వాల్)కు ఉన్న సమస్య ఏమిటి? మిగితా ఇద్దరు ఆర్గాన్ డొనేషన్ తీసుకొన్న వారికి ఏర్పడిన ప్రమాదానికి సికందర్ ఎలా అడ్డుగా నిలిచాడు. మంత్రి ప్రధాన్ కొడుకు అర్జున్ పరిస్థితి ఏమైంది? మంత్రి ప్రధాన్‌కు ఎలాంటి గుణపాఠం చెప్పాడు? అనే ప్రశ్నలకు సమాధానమే సికందర్ మూవీ సినిమా కథ.

దర్శకుడు ఏఆర్ మురగదాస్ గతంలో కూడా సామాజిక అంశాలను ఇతివృత్తంగా చేసుకొని సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో సినిమాలను అందించారు. సల్మాన్ లాంటి స్టార్ హీరోను టార్గెట్ చేసుకొని అవయవదానం గురించి ప్రేక్షకులకు అవగాహన కల్పించే విధంగా సల్మాన్ ఇమేజ్‌కు తగిన కథను రాసుకొన్నాడు. అయితే కథను బలమైన సన్నివేశాలు రాసుకొనే క్రమంలో ఆయన ట్రాక్ మిస్ అయ్యాడనే ఫీలింగ్ కలుగుతుంది. మంత్రి, ఆయన కొడుకుతో వైరం అనే పాయింట్‌ను ఈ కథలోకి జొప్పించడమే మైనస్‌గా మారింది. రాజవంశానికి చెందిన రాజాసాబ్.. తలచుకొంటే ఏదైనా చేయగలడు. కానీ ఆ క్యారెక్టర్‌కు ఉన్న స్ట్రెంగ్త్‌ను సరిగా ఉపయోగించుకోలేకపోయాడనే ముమ్మాటికి నిజం. సల్మాన్ ఖాన్ ఎనర్జీ, స్టార్‌డమ్‌ను క్యాష్ చేసుకోవడంలో మురగదాస్ పూర్తిగా విఫలమయ్యాడని చెప్పవచ్చు. ఇక సల్మాన్ ఖాన్ రాజాసాబ్‌గా తన స్టైల్, ఎనర్జీ, ఇమేజ్‌కు తగినట్టుగానే ఫ్యాన్స్‌కు పండగ వాతావరణాన్ని తెచ్చిపెట్టాడనే చెప్పాలి. కానీ సల్మాన్ పాత్ర చూస్తే కింగ్ సైజ్ క్యారెక్టర్ మాత్రం కాదు. రష్మిక యువరాణిగా గ్లామరస్‌గా కనిపించింది. కానీ రష్మిక బాక్సాఫీస్ జోష్‌కు అడ్డుకట్టపడిందనే చెప్పాలి. కాజల్ అగర్వాల్ చాలా నాసిరకమైనా పాత్రకే పరిమితమైంది. ఎలాంటి స్కోప్ లేని వైదేహీ పాత్రలో కనిపించింది. సత్యరాజ్, ప్రతీక్ బబ్బర్, శర్మాన్ జోషి పెద్దగా ప్రాధాన్యం పాత్రలే అనిపిస్తాయి.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ స్టార్‌డమ్‌కు తగినట్టుగా పాటలు ఉన్నాయి. ఈ సినిమాలో యాక్షన్ డ్రామాతోపాటు డైలాగ్స్ డ్రామా కూడా ఎక్కువగానే ఉంది. కొన్ని చోట్ల డైలాగ్స్ గుండెను తాకుతాయి. తిరు సినిమాటోగ్రఫి, సంతోష్ నారాయణ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. సినిమా కథకు తగినట్టుగా సాజిద్ నాడియావాలా గ్రాండియర్‌గా నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ బాగున్నాయి. కానీ కంటెంట్ వాల్యూస్ లేకపోవడం ఈ సినిమాకు మైనస్. ఇంకాస్త కంటెంట్ మీద ఫోకస్ పెట్టి ఉంటే.. బెటర్ రిజల్ట్ వచ్చి ఉండేదనిపిస్తుంది.

ఆర్గాన్ డొనేషన్, లవ్, ఎమోషన్స్ అంశాలను జోడించి సల్మాన్ ఖాన్ స్టార్ వాల్యూకు తగినట్టుగా రూపొందించిన సినిమా సికందర్. పక్కా మాస్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకుడి ఈ సినిమా నుంచి క్రేజీగా తీసుకెళ్లే అనుభూతులు ఏమీ లేవనే చెప్పాలి. హిందూ రిలేటేడ్ సీన్లలో సల్మాన్ ఫెర్ఫార్మెన్స్ బాగుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వెళ్తే మాస్ అంశాలు మెప్పిస్తాయి. సల్మాన్ ఫ్యాన్స్‌కు మాత్రం ఏ విధమైనా నిరాశ ఉండదు. కాకపోతే సికందర్.. బాలీవుడ్ సినిమాకు తక్కువ.. సౌత్ సినిమాకు ఎక్కువగా ఉంది అనిపిస్తుంది.



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com